తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల　కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
31 ఆగస్టు 2026
పేజీలు : 8
Follow :





## ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

**✹ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు**

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లతో పేదింటి నిరుపేదల కల సాకారం అయిందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఆదివారం మండలంలోని కందునూరిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను స్థానిక నాయకులు పన్నాల రామన్న తిరుపతితో కలిసి ప్రారంభించారు.గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యేను లబ్ధిదారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పన్నాల రాములు,పన్నాల హనుమక్క,పన్నాల తిరుపతి,స్థానిక సర్పంచ్ చొప్పరి శైలజ అంజయ్య,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మరపురానిది

**○ ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు**

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదర్శంగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో స్థానిక సాయిరాం ఫంక్షన్ హాల్ లో సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాల లో 1973-74 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించి 52 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ కలయిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,పలువురు ప్రజాప్రతినిధులు పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం కృషి: గంగుల కమలాకర్

**రూ.50 లక్షల నిధులతో 58వ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30, ( జనంసాక్షి)** నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని 58వ డివిజన్ టవర్ సర్కిల్ వినాయక మందిరం ప్రాంతంతో పాటు పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన రూ.50 లక్షలతో చేపడుతున్న మురుగునీటి కాలువల పైపులైన్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

వార్తా లోపలి పేజీలో



## తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద

- ○తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్
- ○మున్సిపల్ సాధారణ నిధులతో రూ.33 లక్షలతో రోడ్డు నిర్మాణం
- ○ప్రజా సమస్యలకు ప్రత్యేక చొరవ - రాకపోకలకు మరింత సౌకర్యం
- ○నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :** తీగలగుట్టపల్లి రైల్వే గేట్ నుండి ప్రతిరోజు పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు సౌకర్యం సరిగా లేక ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకచ్చినందున ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో మేయర్ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల కొరత ఉందని ఆర్అండ్‌బీ అధికారులు మేయర్‌కు తెలియజేయడంతో, ప్రజలు మరింత కాలం ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ మార్గంలో సమస్యను పరిష్కరించాలని మేయర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా మున్సిపల్ సాధారణ నిధులు నుంచి రూ.33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుని, అందులో భాగంగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ స్కీం కింద ఆర్ఓబీ నిర్మాణానికి దాదాపు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించారని, ఆ నిధులతో చేపట్టిన ఆర్ఓబీ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిం చినందుకు **మిగతా 2లో**

# శిశుమందిర్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30, ( జనం సాక్షి)**
శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్ (ఈ/ఎం)లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఉత్సాహ భరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం వివిధ విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసంలో విద్యతో పాటు క్రీడలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, బొడ్ల శ్రీనివాస్, కోట లక్ష్మారెడ్డి, కొత్తూరి ముకుందం, అప్పిడి వకుళాదేవి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్‌రావు, మేచినేని దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# స్వేరో అంటే కఠినమైన క్రమశిక్షణ

## స్వేరోలో అత్యంత కీలకమైన కార్యక్రమం ప్రేరణ

## స్వేరో వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**గంగాధర ఆగస్టు30(జనంసాక్షి):**
అక్షరము, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం, ఈ నాలుగు నియమాలతోనే స్వేరో నడుస్తుందని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం వెలిచాల ఎక్స్ రోడ్డు నుండి ర్యాలీగా మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తా వరకు స్వేరోస్ తో కలిసి ఓర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుల మతాలు పార్టీలు ప్రాంతాలతో అక్కరలేకుండా స్వేరోస్ క్రమశిక్షణతో పని చేస్తుందని అన్నారు. స్వేరోస్ ప్రతి ఉదయం ఉదయం 5 గంటలకు లేచి రన్నింగ్ వ్యాయామం చేయాలన్నారు కఠినమైన క్రమశిక్షణ కలిగి ఉండాలి ప్రతి శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రేరణ చేయాలన్నారు స్వేరోలు అత్యంత కీలకమైన కార్యక్రమం ప్రేరణ అని అన్నారు. ప్రేరణలో స్వేరో దీపం శూన్యంలో మెడిటేషన్ స్మరణం కర్మ అను వాటిని సాధన చేయాలన్నారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా యూ ట్యూబ్ బానిసై చెడిపోతున్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు నల్లగొండ జిల్లాలో ప్రిన్సిపాల్ రూపారెడ్డిని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు యూ ట్యూబ్ లో చూసి హత్య చేయడం దారుణం అన్నారు విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచనలు మార్చుకుని అభివృద్ధి చెందాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ దాసరి ఉష. కొంకటి శంకర్. మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్. మరియు ఆయా జిల్లాల నుండి వచ్చిన స్వేరోస్ పాల్గొన్నారు.



## తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద

స్థానిక ప్రజలు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు మేయర్ కొలగాని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మేయర్ తీసుకున్న చొరవను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజానికి పవన్‌కుమార్ సేవలు ఎంతో అవసరం

## నిబద్ధత కలిగిన అధికారితో కరీంనగర్‌కు మంచి పేరు: మాజీ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30, ( జనం సాక్షి)**
జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో పవన్‌కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై పవన్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ పవన్‌కుమార్ నిబద్ధతతో పనిచేసే మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి మాత్రమే పవన్‌కుమార్ విరమణ పొందుతున్నారని, సమాజానికి, ముఖ్యంగా కరీంనగర్ ప్రాంతానికి ఆయన సేవలు భవిష్యత్‌లోనూ అవసరమని అన్నారు. ఉద్యోగ విరమణ సమయంలో తోటి ఉద్యోగులు, సహచరులకు బాధ కలిగినా, కుటుంబ సభ్యులతో ఇకపై ఎక్కువ సమయం గడిపే అవకాశం లభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. పవన్‌కుమార్ మిగిలిన జీవితాన్ని ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పలువురు జిల్లా అధికారులు, పవన్‌కుమార్ సహోద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అనుమానస్పదంగా మృతిచెందిన నవీన్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నివాసముంటున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గాదం నవీన్ కుమార్ ముస్తాబాద్ మండలంలోని గోపాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్నాడు. భార్య లావణ్య తన అన్నకు రాఖీ కట్టడానికి హైదరాబాద్‌కు వెళ్లగా బంటరిగా ఉన్న నవీన్ ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అద్దెకు ఉన్న తన ఇంట్లో నవీన్ అనుమానస్పదంగా మృతిచెందాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య లావణ్య, ఒక కొడుకు ఉన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిఆర్ఎస్ గెలుపుఖాయం



- ◆ **వైద్యం, విద్య, ఉపాధి, వ్యవసాయం పేదలకు భారం కావద్దనే పాంచజన్య పథకాల హామీ**
- ◆ **హామీలు నెరవేర్చని ప్రభుత్వాలను గద్దె దించాలి**
- ◆ **సదాశివనగర్ మండలనీలో టిఆర్ఎస్ లో భారీగా చేరికలు**
- ◆ **టిఆర్ఎస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్**

**సదాశివనగర్ ఆగస్టు 30 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ అన్నారు. ఆదివారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి, అమర్ల బండ, తుక్కోజి వాడి గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీ లకు రాజీనామా చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, పేదల సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి పథకం, రైతుల అభివృద్ధి ధ్యేయంగా వ్యవసాయ పథకం, సామాజిక న్యాయమే లక్ష్యంగా సమాజంలోని సబ్బండ వర్గాలకు న్యాయం చేయాలని కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. పాంచజన్య పథకాలతో టి ఆర్ ఎస్ ముందుకెళ్తుందన్నారు. సదాశివ నగర్ మండల కేంద్రంలో పార్టీని ముందుకు తీసుకెళ్తున్న మండల అధ్యక్షుడు సాయ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు.

**పార్టీలో చేరికలు**
సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉప్పల్ వాయి సంధ్య, తండా స్వామి, చాకలి స్వామి, చాకలి సౌందర్య, చాకలి రాజవ్వ, డంగు వెంకటి, అస లింగం, మధు, రమేష్, రాజు, అమర్ల బండ కు చెందిన వార్డు మెంబర్ గుండెల్లి జీవిత, పరిధిపేట గోదావరి, పరిధిపేట రావణ్, గుండెల్లి సాయి కుమార్, తుక్కోజీ వాడి గ్రామానికి చెందిన జెర్రి పోతుల రాజవ్వ, రజిత, లత, మ్యాదరి భాస్కర్, జర్రి పోతుల లింగం, రాజయ్య, జెర్రి పోతుల గంగా సాయిలు, కడ్తాల నవీన్, గైని చింటూ లు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సాయ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, చాకలి లింగం, సాయిలు, రాజయ్య, కడ్తాలా నవీన్, గ్రామ అధ్యక్షుడు కడ్తాలా రాజు, అరగొండ రవి, పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో హెచ్‌సీఏ క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు పరిశీలన

**కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 30, ( జనం సాక్షి)**
నగరంలోని అలుగునూరులో ఉన్న వెల్చాల జగపతిరావు స్మారక క్రికెట్ మైదానం, అకాడమీని భారత మాజీ క్రికెటర్, హైదరాబాద్ క్రికెట్ సంఘం క్రికెట్ నిర్వహణ విభాగం అధిపతి అంబటి రాయుడు, జిల్లా క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ హెచ్‌సీఏ కార్యదర్శి టి. శేషనారాయణ్, హెచ్‌సీఏ మహిళా క్రికెట్ అభివృద్ధి విభాగం అధిపతి సునీత ఆనంద్ ఆదివారం సందర్శించారు. గ్రామీణ, జిల్లా స్థాయిలో క్రికెట్ మౌలిక వసతులను బలోపేతం చేయడం హెచ్‌సీఏ ప్రణాళికల్లో భాగంగా ఉంది.
ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. అగం రావు ప్రతినిధి బృందానికి స్వాగతం పలికి మైదానంలో ఉన్న సౌకర్యాలు, టర్ఫ్ వికెట్లు, సాధన వసతులు, జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి కేడీసీఏ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతినిధి బృందం మైదానం, అకాడమీలోని మౌలిక సదుపాయాలను పరిశీలించింది.



**అకాడమీ ఏర్పాటుపై చర్చ**

కరీంనగర్‌లో హెచ్‌సీఏ క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేసే అవకాశాలను ఈ సందర్భంగా పరిశీలించారు. అకాడమీ ఏర్పాటైతే కరీంనగర్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన బాలురు, బాలికలు, పురుషులు, మహిళా క్రికెటర్లకు క్రమబద్ధమైన కోచింగ్, ప్రత్యేక శిక్షణ, ఉన్నత స్థాయి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.
మైదానంలో నిర్వహించిన హెచ్‌సీఏ మహిళల బహిరంగ ఎంపిక పరీక్షల్లో పాల్గొన్న కేడీసీఏ అండర్-16 బాలురు, 40 మందికి పైగా మహిళా క్రికెటర్లతో అంబటి రాయుడు ముచ్చటించారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిరంతర సాధన, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు.సునీత ఆనంద్ మహిళా క్రికెటర్లతో మాట్లాడి కరీంనగర్, పరిసర ప్రాంతాల్లో మహిళా క్రికెట్ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, సదుపాయాలను సమీక్షించారు.ప్రతిపాదిత హెచ్‌సీఏ అకాడమీకి అవసరమైన అదనపు మౌలిక సదుపాయాలను హెచ్‌సీఏ సూచనలు, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా కల్పించేందుకు కేడీసీఏ సిద్ధంగా ఉందని తెలిపింది. హెచ్‌సీఏ సహకారంతో



కరీంనగర్‌ను ఉత్తర తెలంగాణలో ప్రముఖ క్రికెట్ శిక్షణ, అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని కేడీసీఏ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అంబటి రాయుడు, టి. శేషనారాయణ్, సునీత ఆనంద్‌తో పాటు హెచ్‌సీఏ సభ్యులు చెకూరి వెంకటేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, భరణి, నిశాంత్‌రావు, చైతన్య సంస్థల చైర్మన్ రమేష్‌రెడ్డిని కేడీసీఏ అధ్యక్షుడు వి. అగం రావు, కార్యవర్గ సభ్యులు సత్కరించారు.

# సింగరేణిలో ప్రజాస్వామ్యాన్ని కాపాలి

## - ఎన్నికలు నిర్వహించండి: సిఐటియు .. టీబీజీకేఎస్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్ )లో 27-12-2023న సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించగా, అదే రోజున డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), హైదరాబాద్ కార్యాలయం ద్వారా ఎన్నికల ఫలితాలతో పాటు గుర్తింపు పొందిన/ప్రతినిధి యూనియన్ హోదాను ప్రకటించారు. అయితే ఎన్నికైన యూనియన్లకు సంబంధిత గుర్తింపు/ప్రతినిధి హోదా లేఖలు 09-09-2024న అందజేయబడ్డాయి. ఎన్నికలు జరిగి ఇప్పటికే రెండేళ్లు పూర్తయ్యే దశకు చేరుకున్నందున, గుర్తింపు పొందిన యూనియన్ హోదా లేఖలు అందిన తేదీ నుంచి లెక్కించినా రెండేళ్ల కాలం 08-09-2026 నాటికి పూర్తవుతుందని లేఖలో పేర్కొన్నారు. అందువల్ల సింగరేణిలో కార్మికుల ప్రజాస్వామ్య, పారదర్శక ప్రాతినిధ్య వ్యవస్థను కొనసాగించేందుకు వీలైనంత త్వరగా తాజా ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను కోరారు. అలాగే కొత్త ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు సింగరేణిలో పనిచేస్తున్న అన్ని ట్రేడ్ యూనియన్లకు సమాన హోదా కల్పించాలని, తద్వారా ఉద్యోగులందరికీ యూనియన్ ప్రాతినిధ్యంలో సమాన అవకాశాలు లభించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియను వర్తించే నిబంధనలు, విధానాలకు అనుగుణంగా త్వరితగతిన నిర్వహించి, అప్పటివరకు అన్ని ట్రేడ్ యూనియన్లకు సమాన హోదా కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి టి. రాజారెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకే ఎస్) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కూతాటి తిరుపతి

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డీసీసీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి

**చిగురుమామిడి ఆగస్టు 30 (జనంసాక్షి):**
మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీసింగిల్ విండో డైరెక్టర్ కూతాటి తిరుపతి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మాచమల్ల రమణయ్యల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బడుకోలు దేవేందర్ రెడ్డి,కూతాటి తిరుపతి యువజన కాంగ్రెస్ మాజీమండల అధ్యక్షుడు మిట్టపల్లి ఆదర్శ్ లు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామం మహిళా అధ్యక్షురాలు యాంసాని కనకవ్వ,వార్డ్ సభ్యులు కొంకట బిక్షపతి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చట్ల మొగిలి,మాచమల్ల కిషోర్, బద్దిపడిగే మల్లికార్జున్ రెడ్డి, మిట్టపల్లి ఆదర్శ్,మామిడి శీను,కొమురె పరశు రాములు,మామిడి రమేష్,బొమ్మనపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ మామిడి రాజు,సొల్లు శ్రీనివాస్,సొల్లు రవి, తాటిపెల్లి జగన్ రెడ్డి,బొల్లి రమేష్,మామిడి మల్లయ్య,దరిపెల్లి కనకయ్య, మాచమల్ల నరసింగరావు,కొంకట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం :ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యం

**మల్యాల ఆగస్టు 30 (జనం సాక్షి)**
పోతారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొల్లూరి గంగాధర్ చైర్ పర్సన్ పోతారు పాక్స్,వైస్ చైర్ పర్సన్ నల్ల వసంతతిరుపతిరెడ్డి,డైరెక్టర్లు పారుపల్లి విజయ,ముత్యాల రమేష్,గజ్జల లక్ష్మి, భోగ శంకర్, దండే మనోహర్,శెట్టి లక్ష్మారెడ్డి, క్యాతం మనోహర్ రెడ్డి,బద్దం భూమక్క,బొజ్జ తిరుపతి,గుర్రం చంద్రయ్య ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ కొండపల్కల గోదాదేవి రాంమోహన్రావు, సింగిల్ విండో పరిధిలోని సర్పంచ్ లు రాజారం రాంపూర్ విజయ్,బద్దలు సంధ్య, తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మిలిటరీ శ్రీనివాస్, ముత్యంపేట, సర్వాపూర్,లంబాడి పల్లె, తాటిపల్లి,మ్యాడం పల్లి, ఓబులాపూర్ సర్పంచులు దారం ఆదిరెడ్డి,జంగిలి హనుమంతు,మరాఠీ సంధ్య, సత్తయ్య,గాదం అంజయ్య,గాదం కుమార్, పాక్స్ చైర్మన్ లు నేరెళ్ల సతీష్ రెడ్డి,రాంలింగ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్,యవజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి సీనియర్ నాయకులు వెలమ



లక్ష్మారెడ్డి దొంగ ఆనందరెడ్డి,మ్యాక లక్ష్మణ్,అరుణ్ రావు,కంటే అరుణ్,ఉప సర్పంచ్ లు బక్కిశెట్టి శ్రీనివాస్ కంచర్ల లక్ష్మణ చారీ,మల్లేశం గౌడ్,బండి రవి గౌడ్ బివి రమణ నర్సింహా రెడ్డి గుర్రం వెంకన్న చంద్రయ్యా సుల్తాన్ లచ్చయ్య మరాఠి బుచ్చిరెడ్డి శంకర్ గౌడ్ దిండు ప్రవీణ్ పొన్నం శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ ప్రతీఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట కొండా మైసమ్మ సీసీ రోడ్డు మంజూరు చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న. ఆదేశాల మేరకు ప్రారంభిం చారు. సర్పంచ్ మస్కూరి కాశీరాం, పాలకవర్గం ఉప సర్పంచ్ జీనుక రేవతి కరుణాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి, ఆలయకమిటీ సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మూదం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నగర్ ఉత్సవ కమిటీ ఎన్నిక

**సుల్తానాబాద్,ఆగస్టు 30 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల రోడ్డులోని గణేశ్ ఉత్సవ కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాటిపల్లి రాజు,కార్యదర్శి కోడూరి వెంకటేశం,ట్రెజరర్ రాయిళ్ళ నవీన్ లను అనుకున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి నవరాత్రోత్సవాలు అతి వైభవంగా జరిపించాలని కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్,తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.





# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**గంగాధర ఆగస్టు 30 (జనంసాక్షి):**
గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆడెపు మురళి(47) అనే వ్యక్తి ఆదివారం ఉదయంకాలకృత్యాలు తీర్చుకోవడానికి బూరుగుపల్లి గ్రామ చెరువు వద్దకు వెల్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య ఆడెపు సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

### కామారెడ్డి పట్టణ కాంగ్రెస్‌లో కొత్త వార్డు కమిటీలు

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 30 (జనం సాక్షి)**
కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో పట్టణంలోని 10, 12, 35వ వార్డులకు నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేశారు.
దేవునిపల్లిలోని మున్నూరు కాపు సంఘం భవన్‌లో గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి మండల అధ్యక్షుడు రాజా గౌడ్ ఆధ్వర్యంలో వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన వార్డు కమిటీల ఎన్నిక కార్యక్రమం చేపట్టగా, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన కమిటీలను ప్రకటించారు. 10వ వార్డు కమిటీ:అధ్యక్షుడిగా ఉరుదొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా మరకంటి స్వామి, నీలం రవి, కార్యదర్శిగా లద్దూరి నాగార్జున, కోశాధికారిగా ఆరిఫ్ నియమితులయ్యారు. సలహాదారులుగా చెట్కూరి గంగారాం, ఉరుదొండ నరేష్, లద్దూరి లక్ష్మీపతి యాదవ్, రాజయ్య, ఎజాజ్, నాగళ్ల రాజయ్య, సాకలి నవీన్‌లను నియమించారు.

**12వ వార్డు కమిటీ:**
అధ్యక్షుడిగా ధర్పల్లి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పార్థసారథి, కార్యదర్శిగా నీలం వెంకటి, కోశాధికారిగా గోలి సుధాకర్, సలహాదారుగా ఉరుదొండ నరసింహులు నియమితులయ్యారు.

**35వ వార్డు కమిటీ:**
అధ్యక్షుడిగా చంద్రకాంతరావు, ఉపాధ్యక్షులుగా రసూల్, జోసెఫ్, జనరల్ సెక్రటరీగా ముజ్జు, యూత్ ప్రెసిడెంట్‌గా నరేందర్, సలహాదారుగా సతీష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి ఖంఅూ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పండ్ల రాజు, గంప ప్రసాద్, నౌసిలాల్ నాయక్, కామారెడ్డి మండల అధ్యక్షుడు రాజా గౌడ్, ఇప్పా శ్రీనివాస్, దేవునిపల్లి మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీపతి యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, వార్డు ఇన్‌చార్జులు చిట్టెడి మధుసూదన్, గంగారాం, నీలం కళావతి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన వార్డు కమిటీ అధ్యక్షులు, నాయకులు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి : పలువురికి గాయాలు

**గంగాధర ఆగస్టు 30 (జనంసాక్షి):**
గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది.మంగపేట గ్రామానికి చెందిన లింగాల దేవమ్మ భర్త దేవయ్య, చొప్పదండి శైలజ, నాగెల్లి లక్ష్మి, నాగెల్లి రాధ, నాగెల్లి మాధవి, పుల్లెల లక్ష్మి, బైరి నర్సమ్మ, గడ్డమీద స్వరూప, అతికేం మమత, బోడ్ల లక్ష్మి తదితర మహిళలు కూలి పనుల నిమిత్తం ఆటో ట్రాలీలో మల్కాపూర్ వైపు వెళ్తుండగా, కరీంనగర్ వైపు వెళ్తున్న కోళ్ల మినీ వ్యాన్ డ్రైవర్ పోతారం పవన్, గ్రామం వేములవాడ, వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ ఆటో ట్రాలీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఢీకొట్టాడు.దీంతో ఆటో ట్రాలీ అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, లింగాల దేవమ్మ తీవ్ర గాయాల కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దేవమ్మ భర్త దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు.





కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో

## ‘మన్ కీ బాత్’ వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
ప్రధాని నరేంద్ర మోదీ ‘మన్ కీ బాత్’ ప్రోగ్రాం దేశ ప్రజల గుండెచప్పుడుగా మారిందని కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా అందించే ‘మన్ కీ బాత్’ సందేశం దేశ పౌరులందరిలో కొత్త ఉత్సాహాన్ని, దేశభక్తిని నింపుతోందన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ప్రధాని మాటల నుండి ఎంతో స్ఫూర్తిని పొందుతున్నారని తెలిపారు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పనిచేసే సామాన్యుల శ్రమను గుర్తించి, వారిని ఈ వేదిక ద్వారా ప్రధాని అభినందిస్తున్న తీరు అద్భుతమని కొనియాడారు.ఆదివారం రోజు మోదీ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలను స్ఫూర్తిగా తీసుకుని, కరీంనగర్ జిల్లా పరిధిలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక ఉత్పత్తుల (వోకల్ ఫర్ లోకల్) ప్రోత్సాహం వంటి సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలందరూ గ్రామగ్రామాన ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, దేశ ప్రగతిలో భాగం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వైద రామానుజం, వేస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, వినీత్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండాపై కవిరాజు పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 30, ( జనం సాక్షి)
తెలంగాణ జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది వేళ అక్షర గురుదక్షిణగా జెండాపై కవిరాజు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం భగవత్‌నగర్‌లోని భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ సమాజం, దేశానికి సంబంధించిన అంశాలపై లోతైన అధ్యయనంతో, సమగ్ర అవగాహనతో రూపొందించిన కవిత్వాన్ని పుస్తక రూపంలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో కవితా సంపుటిని రూపొందించడం ఎంతో శ్రమతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ సాహిత్య, సాంస్కృతిక వికాసానికి చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో పరిషత్ చేపట్టే కార్యక్రమాలకు తనవంతు మద్దతు, భాగస్వామ్యం అందిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయ రాజు, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, జిల్లా కార్యదర్శి నంది శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ సామల కిరణ్, ప్రముఖ కవి గంద్ర లక్ష్మణ్‌రావు, భగవతి స్కూల్స్ చైర్మన్ బి.రమణరావు తదితరులు పాల్గొన్నారు.






## 35, 36వ డివిజన్లలో రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలన

**కరీంనగర్, క్రైమ్ ఆగస్ట్ 30(జనంసాక్షి ) :**
నగర పరిధిలోని 35వ డివిజన్, 36వ డివిజన్లలో వేగంగా జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ 35 వ డివిజన్ సాధవేణి సుజాత శ్రీనివాస్,36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్ ఆదివారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న రహదారుల వద్దకు నేరుగా వెళ్లి పనుల పురోగతిని, ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ప్రజల సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యం. కాలనీలలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులన్నీ వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకితీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించాం” అని తెలిపారు.? అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు, ఇబ్బందులుతొలగుతున్నందుకు స్థానిక నాయకత్వానికి, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు,సాధవేణి వినయ్,మెతుకు రజనీకాంత్,కిషన్ పటేల్,బట్టు వినోద్, మణి సాయి పటేల్, చిటంపల్లి కిరణ్, కాలనీవాసులు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలపై పోలీసుల సమన్వయ సమావేశం

## గణేష్ మండలి నిర్వాహకులతో సమావేశం.. భద్రత, ట్రాఫిక్, నిమజ్జన ఏర్పాట్లపై చర్చ

కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 30( జనంసాక్షి) వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సజావుగా నిర్వహించేందుకు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండలి నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ సమావేశం సోమవారం, ఆగస్టు 31న సాయంత్రం 3 గంటలకు కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో జరగనుంది. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఊరేగింపుల నిర్వహణ, నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలపై గణేష్ మండలి నిర్వాహకులతో పోలీస్ అధికారులు సమన్వయం చేయనున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు, నిర్వాహకులు,






ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని అధికారులు సూచించనున్నారు. ముఖ్యంగా గణేష్ మండళ్ల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పించనున్నారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని గణేష్ మండలి నిర్వాహకులు ఈ సమన్వయ సమావేశానికి తప్పక హాజరై, పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది. అందరి సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

# అనుమానాస్పదంగా బిల్ కలెక్టర్ మృతి

గంభీరావుపేట, ఆగస్టు 31, జనం సాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన నవీన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ప్రస్తుతం ముస్తాబాద్ మండలం గోపాల్‌పల్లి గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నవీన్ ఎల్లారెడ్డిపేటలో నివాసం ఉంటున్నాడు. అతని భార్య రాఖీ పండుగ సందర్భంగా పుట్టింటికి వెళ్లిన అనంతరం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. గతంలో నవీన్ ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహించాడు. ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. నవీన్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# లింగంపేటలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

## సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలి: ఎమ్మెల్యే మదన్ మోహన్

### వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధిఆగస్టు 30 (జనంసాక్షి) లింగంపేట మండల కేంద్రంలో తీజ్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో మండల కేంద్రంలో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం ప్రజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు నిర్వాహకులు, స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. తీజ్ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే గొప్ప పండుగ అని అన్నారు. పూర్వీకుల నుంచి తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలను పరిరక్షిస్తూ, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పండుగలు కేవలం ఆచారాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆత్మీయతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. లింగంపేట మండల కేంద్రంలో తీజ్ పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, వేడుకలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. వేడుకల్లో మహిళలు, యువత సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తీజ్ పండుగ వేడుకలు సందడిగా సాగాయి. మహిళలు, యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తీజ్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ప్రజల భారీ పాల్గొనడంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేంగారంలో గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

## కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా

కామారెడ్డి జిల్లా ప్రతినిధిఆగస్టు 30 (జనంసాక్షి) ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మేంగారం గ్రామానికి చెందిన గ్రామ యువ కాంగ్రెస్ అధ్యక్షుడు తంత్రి గణేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మేంగారం గ్రామంలోని గణేష్ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గణేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్, వారికి ధైర్యం చెప్పారు. గణేష్ మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. పార్టీ తరఫున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గణేష్ కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. యువ కాంగ్రెస్‌లో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గణేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గణేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని గణేష్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు.



# రైతాంగ పోరాటాలకు కార్యాచరణ రూపొందించేందుకే జనరల్ కౌన్సిల్

## ఏఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్

సిరికొండ, ఆగస్టు 30 (జనంసాక్షి ): రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) భవిష్యత్ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించేందుకు ఆర్మూర్ డివిజన్ జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్, జిల్లా నాయకులు ఎం. నారగౌడ్ తెలిపారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ జనరల్ కౌన్సిల్‌కు జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్, జిల్లా నాయకులు ఎం. నారగౌడ్ ఆధ్వర్యంలో సిరికొండ మండలానికి చెందిన నాయకులు తరలివెళ్లారు. ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జీ. నడ్పి నర్సయ్యతో పాటు సిరికొండ మండల నాయకులు బి. కిషోర్, జీ. సాయిరెడ్డి, ఎం. పండరి, ఇస్త్రీ గంగాధర్, జంగల్ రాజు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్, నారగౌడ్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐయుకెఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించడంతో పాటు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఉద్యమాలకు దిశానిర్దేశం చేసేందుకు జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మరిన్ని పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనరల్ కౌన్సిల్‌లో భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ "రైతాంగ పోరాటాలు?మన కర్తవ్యం" అనే అంశంపై ప్రసంగించనున్నట్లు నాయకులు తెలిపారు.



# బస్సు పాస్‌ను కండక్టర్‌కు చూపించాలి

## జర్నలిస్టులకు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ సూచన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జనంసాక్షి) ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్ట్ బస్సు పాస్‌ను విధిగా కండక్టర్‌కు చూపించాలని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కోరారు. ఇటీవల ఓ వ్యక్తి గతంలో ప్రముఖ జర్నలిస్టుకు జారీ చేసిన బస్సు పాస్‌పై తేదీని మార్చి, తన పాస్‌గా చూపిస్తూ కామారెడ్డి నుంచి నిజాంసాగర్ వరకు ప్రయాణించిన ఘటన తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ సదరు వ్యక్తిని ప్రశ్నించగా, సరైన బస్సు పాస్ లేదని గుర్తించి టికెట్‌కు సంబంధించిన నగదును వసూలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల వల్ల ఆర్టీసీకి ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల బస్సు పాస్‌ల దుర్వినియోగాన్ని నివారించేందుకు, బస్సుల్లో ప్రయాణించే సమయంలో ప్రతి జర్నలిస్టు తమకు ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే బస్సు పాస్‌ను కండక్టర్‌కు తప్పనిసరిగా చూపించాలని డిపో మేనేజర్ దినేష్ సూచించారు. ఆర్టీసీ సిబ్బందికి సహకరించి పాస్‌లను సక్రమంగా వినియోగించాలని ఆయన జర్నలిస్టులను కోరారు.



# ప్రజా సంక్షేమమే ఇక ఎమ్మార్పీఎస్ లక్ష్యం

## వర్గీకరణతో ఉద్యమం ఆగదు



**కథలాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి)** ప్రజా సంక్షేమమే ఇక ఎమ్మార్పీఎస్, లక్ష్యం అని ఎస్సీ, వర్గీకరణ సాధించిన అంతమాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముగియదని ఇకపై సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమ కథలాపూర్ సంక్షేమం వారి సమస్యల పరిష్కారమే ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, రాష్ట్ర నాయకులు చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ, అన్నారు. ఆదివారం కథలాపూర్ మండల కేంద్రం లో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా మాజీ అధికార ప్రతినిధి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిథులుగా చెట్టుపెల్లి లక్ష్మణ్, కాశవత్తుల లక్ష్మీరాజ్యం మాదిగలు హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేములవాడ నియోజక వర్గంలోని కథలాపూర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నూతన మండల గ్రామ కమిటీల నిర్మాణం చేపడు తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే కథలాపూర్ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వర్గీకరణతోనే ఉద్యమం ఆగదని, ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యమని, లక్ష్మణ్, లక్ష్మీరాజం, లు అన్నారు. కేవలం మాదిగలకే పరిమితం కాకుండా అన్ని అణగారిన వర్గాల కోసం ఎమ్మార్పీఎస్, సామాజిక మానవ పోరాటాలు నిర్వ హించిందని అన్నారు. అందుకే ఇతర కుల ఉద్యమ సంఘాలకు కూడా ఎమ్మార్పీఎస్, ఆదర్శంగా నిలిచిందని చెట్టు పెల్లి లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కథలాపూర్ మండల అధ్యక్షులు మారంపెల్లి వినోద్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, 32, ఏళ్లుగా ఎన్నో ఒడిదు దుకులు, కుట్రలు, వెన్నుపోట్లు, ఎదురైనా మాదిగ సమాజం అండతో ఉద్యమం ముందుకు సాగిందని అన్నారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధిగా పొడిటి అర్జున్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా నక్క శంకర్ మాదిగ కొత్తూరు నవీన్ మాదిగ లు మండల ఉపాధ్యక్షులుగా తరి పృథ్వీరాజ్ మాదిగ ఆయిల్ వార్ కిరణ్, ఎర్ర అంజయ్య, లు, కోశాధికారిగా తుర్తి దేవేందర్ మాదిగ, కార్యదర్శులుగా గజ్జల అశోక్ మాదిగ, లింగంపల్లి నరసయ్య మాదిగ, పానుగంటి అజయ్ మాదిగ, బోయిని జలపతి మాదిగ, సహాయ కార్యదర్శిలుగా రాగుట్ల తిరుపతి మాదిగ, బొడ్డు గణేష్ మాదిగ, బాపురపు నరేష్ మాదిగ, పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు సుంకే శ్రీకాంత్, చౌలమద్ది శంకర్, తెడ్డు గంగారెడ్డి, నల్ల నరేందర్, దయ్యాల నారాయణ మాదిగ, సింగారపు గంగారెడ్డి మాదిగ, దయ్యాల నరేష్ మాదిగ, రాగుట్ల లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు

## ధన్వంతరి ఆరాధనోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 30 జనం సాక్షి :** రాఘవేంద్ర స్వామి మఠం అభివృద్ధికి తన వంతు తోడ్పాటున అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి మఠంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ధన్వంతరి ఆరాధన ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి కరకముల చేత ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు దేశంలోనే రెండో ధన్వంతరి ఆలయం కావడం ఇందూరు ప్రజల అదృష్టం అన్నారు. ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# 1న జిల్లా స్థాయి యోగాసన పోటీలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30 జనంసాక్షి :** యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నందిపేటలోని ఉజ్వల హైస్కూల్‌లో 17వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు ఐశ్వర్య కాళె తెలిపారు. ఈ పోటీలను 8 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారుల కోసం వివిధ కేటగిరీలుగా విభజించి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బాలురు, బాలికలు, మహిళలు, పురుషులకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలకు హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు, ఆన్‌లైన్ నమోదు ప్రతితో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు సెప్టెంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున పాల్గొంటారని ఐశ్వర్య కాళె తెలిపారు. పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం యోగ అసోసియేషన్ అధ్యక్షురాలు ఐశ్వర్య కాళె 8106420241, అధ్యక్షుడు టీ.వీ. ప్రవీణ్ నాయుడు, కార్యదర్శి గంగాధర్ 8074982200 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం కృషి గంగుల కమలాకర్

**రూ.50 లక్షల నిధులతో 58వ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు, కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**వరసిద్ధి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు**

పనుల పరిశీలనకు ముందు గంగుల కమలాకర్, బోయినపల్లి వినోద్‌కుమార్ 58వ డివిజన్‌లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, నాయకులు సోహన్‌సింగ్, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జోంబి రెడ్డి 2' సినిమా నుండి నా పాటను వెంటనే తొలగించాలి

## తెలంగాణ ఉద్యమ గాయకురాలు తేలు విజయ డిమాండ్



**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 30 (జనంసాక్షి ) :** తన అనుమతి లేకుండా తాజా చిత్రం జోంబీ రెడ్డి 2 లో పున్నమ్మ పున్నమ్మ పాటను ఉపయోగించుకున్నందుకు సంబంధిత చిత్రబృందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ పాటను సినిమా నుండి తొలగించాలని తెలంగాణ ఉద్యమ గాయకురాలు తేలు విజయ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రోజు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస స్టేషన్‌లో సిఐ కలిసి ఆ నిరసనను తెలుపుతూ అధికారికంగా ఫిర్యాదు అందజేశారు.

?ఈ సందర్భంగా తేలు విజయ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయం నుండి ఇప్పటివరకు బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతి విశిష్టతల పై అనేక పాటలను స్వయంగా రచించి, పాడి ప్రజల్లోకి తీసుకెళ్లానని తెలిపారు. ఎంతో శ్రమకోర్చి, సొంతంగా రూపొందించుకున్న పున్నమ్మ పున్నమ్మపాటను ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా జోంబీ రెడ్డి 2 సినిమాలో వాడటం వల్ల తమ హక్కులకు, మనోభావాలకు తీవ్ర భంగం కలిగిందని వాపోయారు. హక్కులను ఉల్లంఘించిన వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

?తేలు విజయకు మద్దతుగా నిలిచిన తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... ఉద్యమ కాలంలో తన పాటలతో ఊపిరి పోసిన కళాకారిణి పాటను దొంగతనంగా వాడుకోవడం తీవ్రంగా ఖండించదగిన విషయమని, ఇది తెలంగాణ కళాకారుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.?అనంతరం తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజు మాట్లాడుతూ... కళాకారులు, రచయితల సృజనాత్మక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని స్పష్టం చేశారు. ఈ ఘటన పై అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి తేలు విజయకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, గాలిపల్లి రత్నాకర్ చారి, గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అస్సోసియేషన్ ఎన్నికలంటే ఆడి ఒక ఐక్యతకు మారు పేరు

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 జనంసాక్షి:** పోలీస్ అసోసియేషన్ అంటే ఆ శాఖ ఉద్యోగులకు భరోసా, అండా. విధుల్లో, అనారోగ్యంతో మృతి చెందితే మృతుని కుటుంబానికి ఆ శాఖ ఉద్యోగులు ఒక రోజు వేతనం వారి అసోసియేషన్ నుండి సహకారంగా అందిస్తారు. ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే ఆ అసోసియేషన్ అండగా నిలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల వాతావరణం అనూహ్య పరిణామాల మధ్య రాజకీయ రణరంగాన్ని తలపించింది. సిబ్బంది సంక్షేమం, పరస్పర సహకారం కోసం ఉద్దేశించిన ఈ పవిత్ర వేదిక కాస్తా వ్యక్తిగత ఆధిపత్య పోరుకు, వర్గ విభేదాలకు కేంద్ర బిందువుగా మారింది. సాధారణ ఎన్నికలను తలపించేలా సాగిన ఈ ప్రచార పర్వంలో కొందరు అభ్యర్థులు హద్దులు మీరడం, ఉన్నతాధికారుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం శాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. తెరవెనుక నడిచిన కొన్ని పరిణామాలు, నిబంధనల లోపాలు ఎన్నికల రద్దుకు దారితీశాయి. ఈ నేపథ్యంలో స్పందించిన జిల్లా పోలీస్ కమిషనర్ క్రమశిక్షణ ఉల్లంఘనలపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసిన తీరుపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిబంధనలను సవరించి కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ ఉత్కంఠభరిత ఎన్నికలను సెప్టెంబర్ 1న అత్యంత ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఉన్నతాధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30, (జనం సాక్షి)** దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో ఆదివారం రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడ పోటీలను ఆర్చరీ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ బోధన్ కామారెడ్డి నిజామాబాద్ అండర్ 20 సెలక్షన్స్ రాష్ట్రస్థాయి ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ ప్రతి విభాగానికి 6 చొప్పున మూడు విభాగాలు ఉంటాయన్నారు. ఇండియన్ వార్, రికరువు, కాంపౌండ్ లో భాగంగా బాలికలు ఆరు బాలురు ఆరు క్రీడాకారుల చొప్పున సెలక్షన్స్ ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు దేశస్థాయిలో నిర్వహించే క్రీడలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కోచ్ లు రవీందర్, పీరియా నాయక్, పిన్నం రామచంద్రం, ముదాం శివ శంకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు.



## తక్కళ్లపెల్లి గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**కథలాపూర్ ఆగస్టు 30 (జనం సాక్షి)**

కథలాపూర్ మండలంలోని తక్కెళ్ళపల్లి గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి. సింధుజ ఆదేశాల మేరకు డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమము మరియు నివారణ ఉపాయాలు నివారణ చర్యలు చేపట్టడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి గ్రామ సర్పంచ్ బి.రాజ గంగారాం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతి మంగళ శుక్రవారం రోజుల్లో దోమలు అభివృద్ధి చెందకుండా డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించడం జరిగినది. ఇంట్లో గాని బయట గాని ప్రతి కాంటైనర్లు అనగా నిలకడగల నీరు ఉన్న చిన్న చిన్న పాత్రలు గాని పెంకులు గాని కొబ్బరి బోండాలు గాని కొబ్బరి చిప్పలు గాని కుండలు గాని టైర్లు గాని నిర్మూలించవలసిందిగా సూచించడం జరిగింది. అట్లాగే జ్వరం బారిన పడిన ఎవరైనా గాని దయచేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అనగా మన కత్లాపూర్లో గాని ప్రభుత్వ ఆసుపత్రి కోరుట్లలో గాని జిల్లా ఆసుపత్రి జగిత్యాల్లో గాని పరీక్షలు జరిపించుకోవాల్సిందిగా కోరడమైనది. మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ డెంగ్యూ వ్యాధి ఏలిసా టెస్ట్ ద్వారానే మాత్రమే గుర్తించబడుతుంది కావున ప్రభుత్వ ఆసుపత్రిలో తప్ప ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్లినచో భయభ్రాంతులకు గురి అయి వ్యాధితో ఏమవుతుందని ఆందోళనలో అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి చికిత్సలు జరిపించుకోవాల్సిందిగా కోరడమైనది. ఇంటింటా ఫీవర్ సర్వేజరిపి జ్వరం తో బాధపడిన ముగ్గురికి చికిత్స అందించి సోమవారం రక్తపరీక్ష గురించి కథలాపూర్ ఆసుపత్రికి రావాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ టి.వేణుగోపాల్ మేటుపెల్లి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ నుంచి వచ్చిన సబ్ యూనిట్ఆఫీసర్ బేగ్, ఏఎన్ఎం రజిత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నుండి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి సస్పెండ్

**గన్నేరువరం, ఆగస్టు 30 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా పార్టీ విధానాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ని మానకొండూరు నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు.

## ఆదివారహస్వామిని దర్శించుకున్న ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దంపతులు



**కమాన్ పూర్, ఆగష్టు 30, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామిని ఆదివారం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ దగ్గరుండి వారికి దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు రామానుజాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాల్వతో ఘనంగా సన్మానించారు.



## బీ.ఎల్.ఓకు ఎస్ఐఆర్ సర్వే లో సహకారం అందజేసిన సామాజిక కార్యకర్త

**మల్లాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రం లో ఆదివారం రోజు సెలవును సైతం పక్కన పెట్టి 13వ వార్డులో ఓటరు సర్వే లో నోటీసులు వచ్చిన ఓటరు ల ఇంటింటికి వెల్లి రాధ అనే బీ.ఎల్.ఓ ఓటరు లకు నోటీసు లు అందజేసారు. ఈ ప్రక్రియ లో ఆమె సోదరుడు అయిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తనవంతు సహకారం అందించారు.ప్రతీ ఓటరు ఓటు అనవసరం గా తీసివేయడం జరగదు,చిన్న చిన్న తప్పులు ఉండడం వల్లనే నోటీసులు వచ్చాయని, నోటీసు వచ్చినంత మాత్రాన మీ ఓటు తొలగించబడినట్లు అనుకోవద్దు అని ఓటరు లకు ఉన్న పలు అనుమానాలు నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంకు ఇస్లావత్ జీవన్, ఇస్లావత్ తిరుపతి, జటోత్ రాజేష్,13 వ వార్డు సభ్యులు భుక్యా శేఖర్ మరియు బంజారా తండా ఓటర్లు సహకరించారు.



## పదోన్నతి తో మరింత భాధ్యత
### సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోహిర్కర్

**గోదావరిఖని,జనంసాక్షి ::**
పదోన్నతి తో బాధ్యత మరింత పెరుగుతుందని పెద్దపల్లి జిల్లా న్యాయాసేవాధికార సంస్థ కార్యదర్శి,శ్రీనిజ కోహిర్కర్ అన్నారు.జూనియర్ సివిల్ జడ్జి నుంచి సీనియర్ సివిల్ జడ్జి పదోన్నతి పొందిన ఆమె కు ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శనివారం రాత్రి అదనపు జిల్లా న్యాయ స్థాన ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమనీ లో మాట్లాడారు. న్యాయ వాద వృత్తి లో నైపుణ్యాన్ని పెంపొందుంచుకొనేలా ప్రతి ఒక్కరూ కృషి చేసి సీనియర్ ల సలహాలు సూచనలు పాటించాలన్నారు. అనంతరం న్యాయవాదులు న్యాయమూర్తిని ఘనం గా సన్మానించి ,మెమెంటో బహుకరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా ఏజీపీ శాంతన్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ కుమార్ ముచ్చకుర్తి,మహిళా ప్రతినిధి ముక్కెర అంజలి,క్రీడా సంస్కృత కార్యదర్శి అసంపల్లి రవీందర్ ,గ్రంథాలయ కార్యదర్శి గజ్జెల ప్రసన్న నాయకులు జవ్వాజి శ్రీనివాస్ జాగిరి రాజయ్య చిదురల రమేష్ షానవాజ్ దాట్ల కిరణ్ కుమార్ మార్కాపురి తిలక్ తో పాటు సీనియర్ న్యాయవాదులు కిషన్ రావు కొసన శ్రీనివాసరావు సిరిగ సంజయ్ కుమార్ తదితరులున్నారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ చేయూత



**కమాన్పూర్, ఆగష్టు 30, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో నివసించే వొడ్నాల శ్రీనివాస్(డీజే ) అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు 2,000 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే స్థానిక కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధి రామ్ నగర్ కి చెందిన కొత్తపల్లి రాయమల్లు అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. హనుమాన్ నగర్ లో నివసించే పేద కుటుంబానికి చెందిన మల్యాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆదివారం 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, మాజీ వార్డ్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు శ్రీ కావేటి గోపాల కిషన్ సార్, చెన్నోజు చంద్రశేఖర్ దండె తిరుపతి, శ్రీ కృష్ణ పరమాత్మ భక్తులు శివ రామకృష్ణ, సాగి ఉపేందర్ రావు, నడిగోట్టు సంపత్, వోడ్నాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రశ్నిస్తున్న రామగుండం" పోస్టర్ విడుదల..

**- మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనపై బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య?అరుణ్ కుమార్ ఆగ్రహం..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
"ప్రశ్నిస్తున్న రామగుండం" పేరుతో రూపొందించిన పోస్టర్ను బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య? అరుణ్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంటక పాలనను కొనసాగిస్తోందని ఆరోపించారు.రామగుండం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి పనుల పరిస్థితి తదితర అంశాలపై ప్రజల తరఫున "ప్రశ్నిస్తున్న రామగుండం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారు తెలిపారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రామగుండం నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, అవసరమైన ప్రజా ఉద్యమాలను చేపడతామని తెలిపారు. "ప్రశ్నించే హక్కు ప్రజలది ? ప్రజల తరఫున ప్రశ్నించడం మా బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య?అరుణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వలక్ష్మి నర్సయ్య, మహావాది రామన్న, మామిడి రాజేశ్, మాతంగి రేణుక, దాసరి శ్రీనివాస్, పెద్దపల్లి పవన్,



శ్రీరాముల సత్యం, బాణాల రంజిత్, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చా విశ్వాస్, మహిళా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, మండల అధ్యక్షులు ఐతేపవన్, మిట్టపల్లిసతీష్ , నాయకులు కొమ్మ స్వామి యాదవ్, సృజన శ్రీ రజిత, అడ్డూరి రాజేష్, అరిగేల శ్రావణ్ యాదవ్, శివరామకృష్ణ ,చుక్కల రాములు, బూడిద రమేశ్, పంగ రవి, మల్లేశ్, కంపెల్లి రఘు,సంతోష్, జూపిడి అమరేశ్వరరావు, రాజేష్ శర్మ,మహేందర్, బైరెం కుమార్, ఈదునూరి మల్లేష్,మహిళా నాయకులు, వసంతలక్ష్మి, ధనలక్ష్మి, శ్రీదేవి, అంకుర్ భరత్ అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్న నిధిష్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తనయుడు నిధిష్ ఠాకూర్ ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్‌లో భాగస్వామిగా నిలిచారు.2026 ఆగస్టు 9న హైదరాబాద్, తెలంగాణలో నిర్వహించిన అతిపెద్ద తైక్వాండో పాఠంలో 533 మంది పాల్గొనగా, ఈ రికార్డును జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ అండ్ సుమన్ ఆర్ట్ థియేటర్స్ (భారత్) సాధించాయి.ఈ చారిత్రాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో భాగస్వామ్యానికి గుర్తింపుగా నిధిష్ ఠాకూర్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ లభించింది.

## విద్యుత్ శాఖ ఏ ఈని కలిసిన గ్రామ సర్పంచి చిగురు నరేష్

**ముస్తాబాద్ ఆగస్టు 30( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల విద్యుత్ శాఖ అధికారి ఏ ఈ విష్ణు తేజ కలిసి బదనకల్ గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను వివరించి త్వరితగతిన మా సమస్యను పరిష్కరించాలని కోరడమైనదిఇందులో భాగంగా గ్రామంలోని సింగల్ ఫేస్ మూడు డి టి ఆర్ లు ఎనిమిదవ వార్డు ఐదవ వార్డు రెండవ వార్డులకు మరియు అంబేద్కర్ కాలనీలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మరియు వేణుగోపాల స్వామి టెంపుల్ వద్ద ఉన్నటువంటి రెండు ట్రాన్స్ఫార్మర్లను వాటిపైన ఓవర్ లోడ్ ఉన్నందున అదనంగా మూడు ట్రాన్స్ఫార్మర్లను మాకు అందించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగిందిగ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇండ్లకు అదనపు పోల్స్ మంజూరు చేయాల్సిందిగా కోరడమైనదిఈ కార్యక్రమంలో బదనకల్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ , గన్నవారిపల్లి సర్పంచ్ రఘు ,బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహులు పాల్గొనడం జరిగింది.



## మానాల - మరిమడ్ల రహదారికి మరమ్మతులు

**రుద్రంగి ఆగస్టు 30 (జనం సాక్షి)**
రుద్రంగి మండలం మానాల గ్రామం నుంచి మరిమడ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించడం



ప్రమాదకరంగా మారింది.ఈ విషయాన్ని గమనించిన మానాల, మరిమడ్ల ఉమ్మడి గ్రామాల గ్రామ పంచాయతీ పాలకవర్గాలు వెంటనే చొరవ తీసుకున్నాయి. ఉన్నతాధికారుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో రహదారి మరమ్మతు పనులు చేపట్టాయి.పాడైపోయిన ప్రాంతాల్లో ట్రాక్టర్లతో మట్టి, మొరం తోలించి గుంతలను పూర్తిగా పూడ్చివేశారు. రోడ్డును చదును చేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీలు చేసిన ఈ పనిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ..

**గన్నేరువరం, ఆగస్టు 30 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, క్యాసినోలు, జూదం వంటి చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటకం తిరుపతి,వివిధ గ్రామాల సర్పంచులు కర్నే చంద్రయ్య,జంగటి ప్రకాష్, అంజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి,జిల్లా నాయకులు చిట్కూరి అనంతరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, గుర్రం వాసు గౌడ్, వినయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, మహిళా అధ్యక్షురాలు జెల్లా రాజేశ్వరి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్,దొగ్గల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో 3కే పరుగుపందెం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
జ్యోతినగర్‌లోని ఎంజీ స్టేడియంలో ఎన్‌టిపిసి స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సాహభరితమైన 3కే పరుగుపందెంతో ఎన్‌టిపిసి రామగుండం జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంది. ఉద్యోగులు, వారి కుటుంబాలు ఫిట్‌నెస్, క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రోత్సహిస్తూ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్‌టిపిసి రామగుండం కమ్యూనిటీ యొక్క బలమైన క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, వివిధ వయస్సుల మరియు వర్గాలకు చెందిన 226 మంది ఈ పరుగుపందెంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో 45 ఏళ్లు పైబడిన 40 మంది పురుషులు మరియు 6 మంది మహిళలు, 45 ఏళ్ల లోపు 90 మంది పురుషులు మరియు 50 మంది మహిళలు, 40 మంది బాలురు, బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్యోగులు, మహిళలు మరియు పిల్లలు కార్యాలయానికి అతీతంగా ఒకచోట చేరడానికి, ఫిట్‌నెస్, స్నేహభావం మరియు చురుకైన జీవన సంస్కృతిని ప్రోత్సహించడానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఎన్‌టిపిసి రామగుండంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలలో, ప్రజలు ఉత్సాహంగా తరలిరావడం, ఉల్లాసంగా పాల్గొనడం వల్ల 3కె పరుగుపందెం ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది.




## అక్రమ ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో ఆదివారం ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని అట్టి ట్రాక్టర్ యజమాని అయిన శీతల నరేష్, డ్రైవర్ కూడెల్లి రాజులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమేష్‌గౌడ్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు.



## తెలంగాణ ఉద్యమకారుల జే.ఏ.సీ చైర్మన్ గా గజ్జెల దేవరాజు.

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 30 (జనంసాక్షి)**
తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జే.ఏ.సీ చైర్మన్ గజ్జల దేవరాజు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం 2001 నుండి 2014 వరకు ఏకధాటిగా నడిచిందని, అనంతరం తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ప్రభుత్వాలు గుర్తించలేదని, ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 22 సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ ఒత్తిడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు. గత మూడున్నర ఏండ్లు గడిచినా ప్రభుత్వం ఎలాంటి హామీలు నెరవేర్చలేదని అన్నారు. తమను జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం అందించాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు, తగిన గౌరవాన్ని సాధించేందుకు తెలంగాణ ఉద్యమకారుల తరఫున నిరంతరం పోరాటం చేస్తానన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలను సమగ్రంగా సేకరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బుస వేణు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో హామీలు ఇచ్చిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ రాచర్ల వెంకన్న, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు అక్కనపెల్లి కరుణాకర్, ఫణి రాజారావు, గుగులోతురేణ, పత్తిపాక పద్మ, మాడుగుల వనజ, శ్రీకాంత్ గౌడ్, అఫ్రోచ్, సికిందర్, షబ్బీర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల్లో సృజనాత్మకతను పెంపొందించాలి



**కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 30, (జనంసాక్షి)**
విద్యాభ్యాసంతో పాటు చిత్రలేఖనం, వ్యాసరచన, క్రీడలపై ఆసక్తి పెంచడం ద్వారా బాలబాలికల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయాలని సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆదివారం స్థానిక మురళీకృష్ణ మందిరంలో దారం సుశీల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలబాలికలకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారిని ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ మాట్లాడుతూ పిల్లలపై చదువు విషయంలో అధిక ఒత్తిడి తీసుకురావద్దని తల్లిదండ్రులకు సూచించారు. వారి ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించడంతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు.చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసి, సృజనాత్మకతను పెంపొందించడం, ఆరోగ్యకరమైన విద్యా?క్రీడా వాతావరణాన్ని కల్పించడం ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మురళీకృష్ణ మందిర సత్సంగ్ అధ్యక్షుడు బొడ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి నల్మాస్ రమేష్ భూమ్‌రావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# తరాల మధ్య పేదరికం కొనసాగింపునకు బాల్యవివాహాలే కారణం

❍ ప్రయోగాల దశలో పెండ్లితో చేటు

❍ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

**పెద్దపల్లి,ఆగస్టు 30(జనంసాక్షి) :** చిన్న వయసులో పెండ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని స్థూలంగా పరిశీలిస్తే తరాల మధ్య పేదరికం అదే విధంగా కొనసాగింపు ఉండేందుకు, త ద్వారా సమాజంలో మహిళలను అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు బాల్యవివాహాలు దోహదం చేస్తున్నాయని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సామాజిక చైతన్య సదస్సులో డాక్టర్ అశోక్ పాల్గొని బాల్యవివాహాల నివారణకై రూపొందించిన 7పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని హెచ్చరించారు. ఈ విషయమై తమ తమ కుటుంబాలలో, సంబంధించిన కుల సంఘాలలో అవగాహన కల్పించాలని కోరారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించాల్సి రావడం, వ్యక్తిగతంగా సమాజపరంగా స్త్రీలకుతీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శిశు మరణాల సంఖ్య, బాల్య మరణాలు,పురిట్లోనే కన్ను మూయడం లాంటి వాటికి బాల్యవివాహాలే కారణమని పేర్కొన్నారు. గాయత్రి విద్యా సంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలలోనే అధికంగా అవుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ ఎల్లంకి రజనీ దేవి,పులి విజయ్, మహేందర్,సుమన్ లతోపాటు స్వరాజ్ టీవీ అధినేత రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధివైపు అడుగులు వేయాలి

## - బావుసాయిపేటలో నాన్‌వెజ్ కర్రీ పాయింట్ ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

కోనరావుపేట(జనంసాక్షి): కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఓంకార్ నాన్‌వెజ్ కర్రీ పాయింట్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్రీ పాయింట్ నిర్వాహకుడు జంగం సంజీవ్‌ను అభినందించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ సొంత వ్యాపారాలు ప్రారంభించి, స్వయం ఉపాధి సాధిస్తూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. యువత కష్టపడి ముందుకు సాగుతూ మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. స్థానికంగా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా గ్రామంలో ఆర్థిక లావాదేవీలు పెరిగి, మరింత మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దేవయ్య,నాయకులు బైరగోని నందు గౌడ్, ఎక్కలదేవి శ్రీనివాస్, జంగం దయాకర్ ప్రభాకర్ పద్మారావు సునిల్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల సాధన కోసం, రైస్ మిల్ కార్మిక సంక్షేమ సంఘం ఆవిర్భావం

❍ కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదు

❍ కార్మికుల పక్షాన ఐ ఎన్ టి యు సి అండగా ఉంటుంది

❍ నూతన అధ్యక్షులు నీరటి శంకర్

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** మండలంలోని వివిధ కర్మాగారాలు, గోదాములు, రైస్ మిల్లులలో పనిచేసే కార్మికుల హక్కులను కాల రాస్తే సహించేది లేదని, నూతనంగా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైస్ మిల్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరటి శంకర్ అన్నారు. ఆదివారం ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా ఆదేశాల మేరకు,రైస్ మిల్లులో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం, నీరటి శంకర్ ఆధ్వర్యంలో రైస్ మిల్ కార్మిక సంక్షేమ సంఘం ఆవిర్భవించింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా బాబర్ సలీం పాషా, అధ్యక్షునిగా నీరటి శంకర్, ప్రధాన కార్యదర్శిగా వేగోళం శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కన్నం ఎల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చొప్పరి వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, గౌరవ సలహాదారుగా పురం హరికిషన్, ఉపాధ్యక్షులుగా చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శిగా రెడ్డి ఐలయ్య, కార్యదర్శిగా పోలవేణి బాలకిషన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన నీరటి శంకర్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో ఉన్నటువంటి రైసుమిల్లులో పనిచేస్తున్న హమాలీలు డ్రైవర్లు మహిళా కూలీలు ఐకెపి హమాలి కూలీలు గుమస్తాల సమస్యల పరిష్కారమే కాకుండా వివిధ కర్మగారాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్మికుల హక్కులైన లేబర్ కార్డులు పనిగంటలు పనికి తగ్గ వేతనం తో పాటు ప్రమాద బీమా వంటి సమస్యల పరిష్కారంలో నూతనంగా ఎన్నికైన కమిటీ ముందుండాలని తీర్మానించారు. కార్మికులకు ఏ సమస్య ఉన్న ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైస్ మిల్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని నీరటి శంకర్ స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# రైస్ మిల్ హమాలి కార్మిక సంఘం అధ్యక్షునిగా నీర టి శంకర్ ఎన్నిక

**సుల్తానాబాద్,ఆగస్టు 30 (జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ కార్యదర్శి నీరటి శంకర్ ను రైస్ మిల్ హమాలి కార్మిక సంఘం అ ధ్ య క్షు ని గా ఎ న్ని క య్యా రు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నీరటి శంకర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఈ ప్రాంతంలో ఐఎన్టీయూసీ సభ్యత్వం తో పాటు, కార్మికుల భద్రతకు పాటుపడతానని,తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నీరటి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ విజయ రమణారావు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ల ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.



# సంపత్ కుమార్ కు గిడుగు రామ్మూర్తి జాతీయ పరిశోధన సాహిత్య పురస్కారం

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** మండలంలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన బహుభాషా వేత్త సంపత్ కుమార్ కు గిడుగు రామ్మూర్తి జాతీయ పరిశోధన సాహిత్య పురస్కారం (2026) తో ఘనంగా సత్కరించారు. సంపత్ కుమార్ 55 పుస్తకాలు రచించారు. తెలంగాణ వ్యవహారిక భాష పైన పరిశోధన చేసి మూడు పుస్తకాలు రాసి, తెలంగాణలో కనుమరుగవుతున్న మరుగు, మాస్టి, నేతకాని, కోయ, గోండు, ఎరుకలి, లంబాడి, కొలిమి, పూస వేర్ల, వంటి 17 భాషా పదాలను, సామెతలను పాటలను సేకరించి రాయడం గొప్ప మేద శక్తితో కూడిన పని. సంపత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,కొలిపాక పెద్దన్న,సర్పంచ్ గుండేటి దేవేందర్, అడ్వకేట్ కోడం అజయ్, దన్నాయక్ శ్రీనివాసరావు, కోడి కనకయ్య,శీలం శంకర్, తదితరులుఅభినందించిశాలువాతోసత్కరించారు.



# 12వ వార్డు అభివృద్ధికి నిరంతర కృషి

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని,12 వ వార్డు స్వప్న కాలనీ రాజమాత గుడి సమీపంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల కువెళ్లే దారి లో నూతన విద్యుత్ దీపాలు వెలిగించేందుకు కరెంటు పోల్స్ ను ఏర్పాటు చేయించినట్లు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి - రాకేష్ తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత చింతకుంట విజయరమణరావు (విజ్జన్న) ప్రభుత్వ విప్,ఆశీస్సులతో ఇట్టి కరెంటు పోల్స్ వేయించినట్లు శ్రావణి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ కు శ్రావణి రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి,చకిలం మారుతి,దొడ్ల సందీప్, నయీమ్,చైతన్య,బాపుశెట్టి,వేణు,రాజయ్య,అనిల్,గౌ ంపల్లి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

